# ఆంధ్రప్రభ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 11 ఆగస్టు 2026 | 12 పేజీలు




# ఎవరికి ఎంత.. ముడుతున్నాయో..!

- ప్రజల ప్రాణాలను.. బలిపీఠంపై పెట్టారు
- నగరంలో విచ్చలవిడిగా.. సిమెంట్, బూడిద బల్కర్లు
- ప్రాణభయంతో వణికిపోతున్న ముత్తుకూరు రోడ్డు వాసులు
- చిల్డ్రన్స్ పార్క్ రహదారి ప్రజల పరిస్థితి కూడా అంతే
- మౌనం వహిస్తున్న.. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖలు
- ఏ ప్రయోజనాలు పొందుతున్నారో.. అని ప్రజల అనుమానాలు
- నెల్లూరు నగరంలో.. భారీ బల్కర్ల రాకపోకలను నిషేధించాలని డిమాండ్

నెల్లూరు నగరంలో ముత్తుకూరు రోడ్డు జంక్షన్, చిల్డ్రన్స్ పార్కు మెయిన్ రోడ్లు నిత్యం జన సమ్మర్ధంతో కిటకిటలాడుతుంటాయి. వేలాది వాహనాలు ఈ మార్గాల గుండా ప్రయాణం చేస్తుండడంతో తరచూ ట్రాఫిక్ కూడా స్తంభిస్తూనే ఉంటుంది. వ్యాపార కూడలిగా మారడంతో పాటు చిల్డ్రన్స్ పార్కు ఉండడంతో ఆ రహదారి ప్రజలతో పాటు చిన్నపిల్లలతో నిండి ఉంటుంది. అటువంటి కీలకమైన రహదారుల గుండా మృత్యు దూతల్లా ముత్తుకూరు మండలంకు రాకపోకలు సాగిస్తున్న బూడిద, సిమెంట్ బల్కర్లు ప్రాణాంతకంగా తయారయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు ప్రాణగండంతో వణికిపోతున్నారు. ప్రాణ నష్టం చోటుచేసుకోకపోయినప్పటికి ఆయా వాహనాల వేగం కారణంగా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదం జరుగుతూనే ఉంది. ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల మౌనం వెనుక వారికి అందుతున్న ప్రయోజనాలు ఏమిటో తమకు అర్థం కావడం లేదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

▪ నెల్లూరు ప్రతినిధి, ఆంధ్రప్రభ

4లో



# వెనక్కి..తగ్గేదేలే !



కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు వైసీపీ నేతలు

- గూడూరు వైసీపీలో .. కొనసాగుతున్న తిరుగుబాటు
- నిరసన ర్యాలీకి .. ముఖ్య నేతలంతా దూరం
- గురవయ్యకు మద్దతిచ్చే ప్రసక్తే లేదు
- నియోజకవర్గ ఇన్‌చార్జీ విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలి
- పార్టీ కార్యక్రమాలను గౌరవిస్తాం
- ఇందుకూరుపేట ర్యాలీకి తరలివెళ్లిన గూడూరు నేతలు

4లో

# 2047 నాటికి .. వికసిత్ భారత్ !

- విజన్‌తో ముందుకు సాగితేనే సాధ్యం
- దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలి
- 10 నుంచి 15 వరకు పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

4లో



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

# రోడ్డు ప్రమాదంలో.. చిన్నారి మృతి



ప్రమాదంలో మృతిచెందిన చిన్నారి

- సొంత రాష్ట్రానికి బయలుదేరి .. అనంత లోకాలకు
- జాతీయ రహదారిపై .. ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు
- మూడేళ్ల పసిపాప మృతి .. ఐదుగురికి గాయాలు
- నెల్లూరు నుంచి ఉత్తరప్రదేశ్‌కు వెళ్తుండగా ప్రమాదం

• వివరాలు 3లో..

## ఇందుకూరుపేట వైసీపీ ర్యాలీ..

# గ్రాండ్ సక్సెస్ !



సీఐతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసన్న

- డీఎస్సీలో అక్రమాలపై నిరసనకు పోటెత్తిన ప్రజలు
- టీచర్ల రిక్రూట్‌మెంట్, అక్రమాలపై సీబీఐ విచారణ చేయాల్సిందే
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి
- ర్యాలీని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు
- మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి
- కోవూరు నియోజకవర్గ ర్యాలీలో గూడూరు నేతల కోలాహలం

4లో

# ఆనం విజయకుమార్‌రెడ్డి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

- పోలీసులను లెక్కచేయని నేతలు
- రోడ్డుపై బైఠాయించిన ఆనం, జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మలు

**నెల్లూరు(బీవీనగర్), ఆగస్టు 10 (ఆంధ్రప్రభ)** : మెగా డీఎస్సీ అక్రమాలపై వైసీపీ శాంతియుతంగా చేపడుతున్న నిరసన ర్యాలీ సోమవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయ కుమార్‌రెడ్డి సారథ్యంలో దివంగత ఆనం వెంకటరెడ్డి విగ్రహం నుండి వీఆర్సీ సెంటర్ బీఆర్ అంబేద్కర్ వరకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ చేపట్టారు. శాంతియుతంగా చేస్తున్న నిరసనను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ శ్రేణులు లెక్కచేయకుండా కదం తొక్కారు. పోలీసులను దాటుకుంటూ వైసీపీ శ్రేణులు బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ర్యాలీని అడ్డుకుంటూ పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. అయినా ఆనం విజయకుమార్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ సంయమనం పాటించాలని ఎలాంటి పొరపాట్లకు తవివ్వకుండా ఒక దశలో నెల మీద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పరిశీలకులు చిలుకూరు సుధీర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిల్ల గౌరీరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు మాలెం సుధీర్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కేసరి శ్యామ్‌సింగ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునందా, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలీసులు, ఆనం దంపతుల మధ్య వాగ్వాదం

## ఘనంగా వెంకటేశ్వర్ల యాదవ్ జన్మదిన వేడుకలు

**కావలి (రూరల్), ఆగస్టు 10 (ఆంధ్రప్రభ)** : ప్రముఖ పారిశ్రామికవేత్త కండే వెంకటేశ్వర్ల యాదవ్ జన్మదినం సందర్భంగా స్థానిక రెడ్ క్రాస్ భవన్ లో ఆయన అభిమానులు,యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం కండే వెంకటేశ్వర్ల యాదవ్‌ను రెడ్ క్రాస్ సభ్యులు శాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఏరియా వైద్యశాలలో రోగులకు బ్రెడ్స్ ,ఫ్రూట్స్ పంచిపెట్టారు. కచ్చేరి మిట్ట లోని బ్లెస్డ్ హోమ్ లో పిల్లలు మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్ పంచిపెట్టి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు డిప్యూటీ తహసీల్దార్ మల్లి నరేష్ మాట్లాడుతూ మా స్నేహితుడు ప్రపంచంలోని 40 దేశాల్లో ఉద్యోగ రీత్యా పర్యటించి దుబాయ్‌లో ప్రముఖ ఎఫ్ఎల్ఐ సంస్థ స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితులు ఏగూరి ఏసు దాసు , మల్లి కార్జున, రాయపాటి దిలీప్ కుమార్,టి ప్రసాద్,కె ప్రసాద్, అభిమానులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న వెంకటేశ్వర్ల యాదవ్ అభిమానులు

# డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 5 ఫిర్యాదులు

- విద్యుత్‌శాఖ ఎస్ఈ రాఘవేంద్రం

**నెల్లూరు(అర్బన్), ఆగస్టు 10 (ఆంధ్రప్రభ)** : విద్యుత్ భవన్‌లో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ. కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్లకు చెందిన వినియోగదారుల నుంచి మొత్తం 5 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లుల రివిజన్, ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ టీమ్ ఏర్పాటు, విద్యుత్ లైన్ షిఫ్టింగ్, సర్వీస్‌పై పేరు మార్పునకు అవసరమైన డాక్యుమెంట్లు, వ్యవసాయ విద్యుత్ సర్వీసులు, లో-వోల్టేజ్ సమస్యలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందినట్లు ఎస్ఈ తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

### 8 నెలల్లో 215 ఫిర్యాదులు- 188 పరిష్కారం

డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ప్రారంభమై దాదాపు 8 నెలలు పూర్తయిందని, ఇప్పటివరకు మొత్తం 215 ఫిర్యాదులు అందగా, వాటిలో 188 ఫిర్యాదులను పరిష్కరించినట్లు ఎస్ఈ కె. రాఘవేంద్రం తెలిపారు. అంటే దాదాపు 90 శాతం ఫిర్యాదులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. మిగిలిన 27 ఫిర్యాదుల్లో కొన్ని సమస్యలకు వినియోగదారులు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో వాటికి ఇప్పటికే ఎస్టిమేట్లు సిద్ధం చేశామని తెలిపారు.

### డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించాలి

వినియోగదారులు విద్యుత్ బిల్లుల చెల్లింపుల్లో డిజిటల్ పేమెంట్స్‌ను అలవాటు చేసుకోవాలని ఎస్ఈ సూచించారు. ప్రస్తుతం ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా విద్యుత్ బిల్లులను సులభంగా చెల్లించవచ్చన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ప్రతిసారి కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, ఇంటి నుంచే విద్యుత్ బిల్లును చెల్లించుకునే సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) షేక్ అల్తాఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్) నెల్లూరు శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు నరసింహారావు, తిరుపతయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


## పబ్లిక్ నోటీసు

M/s. రుద్ర ఫిల్లింగ్ స్టేషన్, వాకర్స్ రోడ్,
నెల్లూరు అను రిజిష్టర్ ఫర్మ్ (131 ఆఫ్ 2023)
తేది : 29-07-2026 నుండి రద్దు అయినది.
కావున ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల
తెలియపరచవలెను.

ఇట్లు : భాగస్తులు
1. బి. భ్రమరాంబ W/o బీవీ సుబ్బారావు
2. ఏ. నితీష్ కుమార్ రెడ్డి S/o చంద్రశేఖర్‌రెడ్డి


# రోడ్డు ప్రమాదంలో ..చిన్నారి మృతి

**దగదర్తి, ఆగస్టు 10 (ఆంధ్రప్రభ)** : స్వగ్రామానికి కుటుంబంతో కలిసి బయలుదేరిన ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం విషాదంలోకి నెట్టింది. అప్పటివరకు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా ప్రయాణిస్తున్న మూడేళ్ల చిన్నారి.. క్షణాల్లోనే తల్లిదండ్రులకు దూరమైంది. దగదర్తి మండలం సున్నపుబట్టి గ్రామ సమీపంలోని జామాయిల్ అటవీ ప్రాంతం వద్ద జాతీయ రహదారి-16పై సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో మూడేళ్ల పసిపాప మృతి చెందగా, మరో ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు జ్యోతినగర్‌కు చెందిన పఠాన్ ముస్లింఖాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో ఉత్తరప్రదేశ్‌లోని తమ స్వగ్రామమైన బస్తై గ్రామానికి బయలుదేరారు. జాతీయ రహదారి-16పై సున్నబట్టి గ్రామ పరిధిలోని జామాయిల్ ఫారెస్ట్ వద్ద ఉదయం ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను కారు వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముస్లిం ఖాన్ మూడేళ్ల కుమార్తె పఠాన్ జైనబ్ ఫాతిమాకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం తరలించేలోపే చిన్నారి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదంలో ముస్లిం ఖాన్, ఆయన భార్య ఉజ్మా ఖాన్, హాసిల్ ఖాన్, పఠాన్ ఆయత్ ఖాన్, తదితరులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను నడుపుతున్న వ్యక్తిని కొడవలూరు మండలం పెయ్యిలపాలెంకు చెందిన బత్తల శ్రీనివాసులుగా పోలీసులు గుర్తించారు.కుటుంబంతో కలిసి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. అప్పటి వరకు తల్లిదండ్రుల మధ్య ఆడుతూ సాగిన పయనం.. చిన్నారి మృతితో కన్నీటి ప్రయాణంగా మారింది. పాప మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం..

- ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- తూర్పు బోయమడుగుల పంచాయతీలో ఇంటింటికీ తెలుగుదేశం

**వరికుంటపాడు, ఆగస్టు 10 (ఆంధ్రప్రభ)** : అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు బోయమడుగుల పంచాయతీ పరిధిలోని అలివేలు మంగాపురం గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ఈ రెండు సంవత్సరాలలో చేపట్టినటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో 4300 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందన్నారు. దుత్తలూరు మండలంలో 2000 కోట్ల రూపాయలతో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మరో వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేయడం జరిగింది. ప్రతిపక్ష నేత, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్ రెడ్డి మీరు పేకాట ఆడే వారిని, మద్యం తాగే వారిని తీసుకువచ్చి డీఎస్సీ పేరుతో ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడం సబబు కాదన్నారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గుర్రం గోపి, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, మండల క్లస్టర్ ఇన్‌చార్జి పోక మహేష్, క్లస్టర్ కోకన్వీనర్ పేరం సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి నాదెండ్ల రాజా, దేవనబోయిన మధు, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏనుగంటి నరేంద్ర, పొద మాధవరావు, నాయకులు మూలే వీరారెడ్డి,పావులూరి మాధవరావు, పావులూరి నారాయణ, పావులూరి శ్రీనివాసులు, మాగంటి శాంతమ్మ, ఆవుల అరుణ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RASMECC & SARC, 19-3-13, రేణిగుంట రోడ్, తిరుపతి-517501, తిరుపతి జిల్లా

అధీకృత అధికారి: Jerin Joseph Alencherry, ఛీఫ్ మేనేజర్ RASMECC & SARC, మొబైల్ నెం.: 85890 61942

**స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన** అనుబంధం-IV-A (నియమం8(6)లోని ప్రొవిజోతో పాటు నియమం9(1) ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) కు రూల్ 9(1) నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్&ఎన్‌ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది. 27-08-2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **డిమాండ్ నోటీసు తేది: 06.09.2025** ప్రకారం తేది.06.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.26,92,516/-** మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొదలగుని. దానిపై సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి

**ఋణగ్రహీతలు: లేట్ శ్రీమతి సి. ఎల్లమ్మ, భర్త: శ్రీ ఎన్. సుధాకర్ నాయుడు, వారి చట్టబద్ధ వారసులు: 1. శ్రీ నర్రావుల సుధాకర్ నాయుడు, తండ్రి: వెంకటప్ప,** డోర్ నెం. 6-7-77, టిటిడి బి-టైప్ క్వార్టర్స్, హరే రామ హరే కృష్ణ రోడ్, వినాయక నగర్, తిరుపతి-517501.
**2.శ్రీమతి ఎన్. మౌనిక, తండ్రి: శ్రీ ఎన్. సుధాకర్ నాయుడు,** ఫ్లాట్ నెం. 404, 4వ అంతస్తు, మౌర్యా మాన్షన్, రాయల్ నగర్, ఆర్.సి. రోడ్, తిరుపతి-517501.
**3. శ్రీ నర్రావుల అఖిల్, తండ్రి: శ్రీ ఎన్. సుధాకర్ నాయుడు,** డోర్ నెం.6-7-77, టిటిడి బి-టైప్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ రోడ్, వినాయక నగర్,తిరుపతి-517501.
**ఖాతా నెం.39494988791.**

**స్థిరాస్తి వివరములు:**
డాక్యుమెంట్ నెం.2765/2020,తేదీ:16-07-2020 ప్రకారం, శ్రీమతి సి.ఎల్లమ్మ, భర్త:శ్రీ ఎన్.సుధాకర్‌నాయుడు పేరున గల ఆస్తి.
'ఎ' షెడ్యూల్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, అల్లిపురం ప్రాంతంలో, సర్వే నెం.9 (ఉపవిభజన అనంతరం సర్వే నెం.9-బి)లో మొత్తం ఎకరా 3.31 సెంట్లు విస్తీర్ణం గల భూమిని లేఅవుట్‌గా విభజించగా అందులో ప్లాట్ నెం.17లో 36 అంకణాలు 8 చ.అ., ప్లాట్ నెం.18లో 35 అంకణాలు మరియు ప్లాట్ నెం.19లో 35 అంకణాలు. మొత్తం కలిపి 106 అంకణాలు 8 చ.అ. లేదా 848.888 చదరపు గజాలు స్థల విస్తీర్ణం.
**హద్దులు: తూర్పు:** మన్నవ మంగారావు స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.20, **పడమర:** 30అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.16 పైహద్దులలో,మొత్తం106అంకణాలు 8చ.అ.స్థలంలో 5.06అంకణాలు లేదా 40.48చ.గజాలు అవిభాజ్యహక్కుతో,అన్నిఅనుబంధ హక్కులతో కలదు.
'బి' షెడ్యూల్: పై పేర్కొన్న 'ఎ' షెడ్యూల్ స్థలముపై నిర్మించబడిన "లోటస్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లో గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జి-3, మొత్తం 1050 చదరపు అడుగుల (ఉమ్మడి ప్రదేశంతో కలిపి) ఆర్.సి.సి. ఫ్లాట్. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** కొంత భాగం కామన్ కారిడార్, కొంత భాగం మెట్లు, కొంత భాగం లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.జి-4తో ఉమ్మడి గోడ పై హద్దుల మధ్యనున్న స్థలంలో, మొత్తం 106 అంకణాలు 8చ॥అ॥ విస్తీర్ణం గల స్థలంలో అవిభాజ్య హక్కుగా 5.06 అంకణాలు లేదా 40.48 చ॥గ॥ స్థల వాటాతో పాటు, "లోటస్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లో నిర్మించబడిన ఆర్‌సీసీ ఫ్లాట్‌లో కామన్ ఏరియాతో కలిపి మొత్తం 1,050చ॥అ॥ విస్తీర్ణం గల నివాస ఫ్లాట్, అలాగే 80చ॥అ॥ కార్ పార్కింగ్ స్థలం, అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని సాధారణ సౌకర్యాలపై ఉమ్మడి హక్కులు, మరియు అన్ని వినియోగ హక్కులతో కూడిన ఆస్తి.

**రిజర్వు ధర : రూ.37,75,000/-** | **ధరావతు : రూ.3,77,500/-** | **బిడ్ పెంపుదల : రూ.5,000/-**

**ఇ-వేలం తేది : 27-08-2026** | **సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
**ఆస్తి తనిఖీ : తేది.17-08-2026 నుండి 24-08-2026 (ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు)**
**మొబైల్ నెం.: 94407 54134, జి.వంశీ, మేనేజరు:99493 49497**

తేది:10-08-2026, ప్రదేశం:తిరుపతి | సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్